

10

## ప్రాణహిత నిర్మాణ స్థలం పరిశీలన


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం । 8 అక్టోబర్ 2025 । ■ 12 పేజీలు


# గోండు వీరుడు కుమ్రంభీంకు ఘన నివాళి

■ జోడేఘాట్‌లో ఘనంగా భీం 85 వర్ధంతి

■ పాల్గొన్న ఇద్దరు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు

■ సాంప్రదాయ బద్ధంగా ఆదివాసుల పూజలు ■ పాల్గొన్న అడవి బిడ్డలు


■ జల్.. జంగల్.. జమీన్‌పై అడవి బిడ్డలకు హక్కులు కాంగ్రెస్‌తోనే సాధ్యం

■ మంత్రులు జూపెల్లి, అడ్లూరి ■ ఆదివాసుల అభివృద్ధికి సర్కారు పెద్ద పీట

■ జోడేఘాట్ నుంచి ప్రభాత సమాచారం, ప్రతినిధి

జల్, జంగల్, జమీన్ పై హక్కుల కోసం నిజాం సర్కార్ పై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం 85 వ వర్ధంతి కేరమేరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసులు కుమ్రం భీంకు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసులు, కొమ్రం భీం వారసులు సంప్రదాయ పూజలు చేసి కుమ్రం భీంను స్మరించుకొన్నారు. రాష్ట్ర మంత్రులు జూపెల్లి కృష్ణా రావు, ఆడ్లూరి లక్ష్మణ్, ఎంపీ గొడం నాగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే పాల్వాయి హరిష్ బాబు, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దిపక్ తివారీ, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, కుమ్రం భీం మనువడు సోనే రావుతో కలిసి కుమ్రంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతు కుమ్రం భీం ఏలక్ష్యంతో పోరాడి ప్రాణ త్యాగం చేసారో ఆ లక్ష్యాలను నెరవేర్చందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందని జల్.. జంగల్.. జమీన్ పై అడవి బిడ్డలకు హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణరావు అన్నారు.







12

చెరువులో పడి

## ఇద్దరి దుర్మరణం

■ అన్నను రక్షించబోయి తమ్ముడు

■ నిర్మల్ జిల్లా కేంద్రంలో విషాదం

## దండారీ సంబురం

■ గుడిరేవులోని కాకో అమ్మవారి ఆలయంలో ఉత్సవాలుప్రారంభం

■ తరలివస్తున్న భక్తులు

■ దీపావళి వరకు కార్యక్రమాలు



3

భూభారతి పెండింగ్ దరఖాస్తులు

## త్వరగా పరిష్కరించాలి

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

■ తహసీల్దార్లతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆదేశం

రాళ్ల చెరువుకు గండి

## పంట పొలాల్లోకి నీళ్లు

ముథోల్‌లో తడిసి ముద్దయిన సోయా, పత్తి



5



10

మద్యంత, నగదు రవాణాపై

## పకడ్బందీ నిఘా ఉంచాలి

■ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

■ తాంసి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# ఆధునిక సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న అధునాతన సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్మీడియట్ కొరకు అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో గల రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును సందర్శించి రైస్ మిల్లుకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాల పురోగతిని పరిశీలించారు. రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లుల నిర్వాహకుల సమన్వయంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుల ఆశయాలు స్ఫూర్తిదాయకం...**





మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి, కొమురం భీం వర్ధంతి వేడుకలలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై వాల్మీకి, కొమురం భీం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యాలను మనకు అందించింది మహర్షి వాల్మీకి రచించిన "రామాయణం" అని, ప్రపంచానికి కర్తవ్య బోధన చేసిన మహా గ్రంథం అని అన్నారు. సత్యం, నీతి, ధర్మ మార్గాలను రామాయణం ద్వారా భవిష్యత్తు తరాలకు అందించారని, వాల్మీకి బోధనలు న్యాయం, సమానత్వ స్థాపనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన వీర యోధుడు, ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం జోడేఘాట్ లో జన్మించి ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి వీరోచిత పోరాటం చేశారని, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం మహానుభావుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారి ఆదర్శాలను భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గుస్సాడీ ఉత్సవాలకు గూడేనికి రూ.50 వేలు ఇవ్వాలి

**ఎమ్మెల్సీ కవిత డిమాండ్**

**ట్యాంక్‌బండ్‌పై కుమ్రంభీంకు నివాళులు**

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** తెలంగాణ మన్నెం పులి, ఆదివాసీ బొబ్బిలి కొమురం భీమ్ అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదివాసీ యోధుడు కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా కవిత ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తమ జాతి కోసం ఎలా పోరాటం చేయాలో దేశం మొత్తం తరతరాలు చెప్పుకునేలా గొప్ప పోరాటం చేసిన బిడ్డ కొమురం భీమ్ అని హర్షం వ్యక్తం చేశారు. కొంత మంది జననం చరిత్ర అయితే.. కొంతమంది మరణం చరిత్ర అవుతుందని కొనియాడారు. కొమురం భీమ్ తన మరణంతో ఆదివాసీలకు ఎన్నో హక్కులను పర్మినెంట్ గా సాధించి పెట్టారన్నారు. 'మావా నాటే మావా రాజ్' అంటే మా గూడెంలో మా రాజ్యమే ఉండాలన్న నినాదం ఆయన తీసుకొచ్చారని తెలిపారు. నిజాం ప్రభుత్వం తలలు వంచి ప్రజా సమస్యలపై దర్బార్ నిర్వహించే వారని గుర్తు కుచేశారు. ఇప్పటికీ భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీలు దర్బార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత వారికి ఇచ్చేటువంటి గౌరవం ఇచ్చామని అన్నారు. జోడేఘాట్‌లో కొమురం భీమ్ స్మృతి వనం కట్టినట్లు తెలిపారు. ప్రతి నవంబర్ నెలలో గుస్సాడి ఉత్సవాలు మొదలు అవుతాయని, ఈ సందర్భంగా గతంలో ప్రతి గూడేనికి రూ.25 వేలు నిధులు ఇచ్చేవారని గుర్తుకు చేశారు. ప్రతి గూడేనికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతిని ముందుకు తీసుకుపోతాయని, కాబట్టి సంస్కృతి బతికించడం ప్రభుత్వాల బాధ్యత అని కల్వకుంట్ల కవిత తెలిపారు.

# బుద్ధుడు చూపిన శాంతిమార్గంలో నడవాలి







**పూజ్య భంతే కమల్ ధమ్మో**

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** గౌతమ బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో నడిచి ప్రశాంత జీవనం గడపాలని పూజ్య భంతే కమల్ ధమ్మో సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సట్వాజీగూడ గ్రామంతో పాటు మిలింద్ నగర్, భీంనగర్ కాలనీల్లో 69వ ధమ్మ చక్ర పరివర్తన్ దివస్, వర్షవాస్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సట్వాజీగూడ గ్రామం నుంచి మిలింద్ నగర్ నుంచి బౌద్ధ ఉపాసకులు బుద్ధుడుగ్రంథతో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారరు. బుద్ధ వందన, ధమ్మ వందన, సంఘ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా పూజ్య భంతే కమల్ ధమ్మో మాట్లాడుతూ బౌద్ధ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. బుద్ధుడు చూపిన మార్గం నేడు ప్రపంచమంతా ఆచరిస్తున్నారని.. ప్రజ్ఞా, శీలం, కరుణ అనే అంశాలపైనే మనిషి జీవనశైలి ఆధారపడి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేంధర్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్, మండల అధ్యక్షులు సూర్యవంశీ ఉత్తం, నాయకులు వాగ్మారే కామరాజ్, సూర్యవంశీ గణేష్, గిల్చే నారాయణ, ఆనంద్‌రావు, సోమోరే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంట కన్నీరు చేతికి వచ్చిన పంట నేలపాలు





**లోకేశ్వరం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఆయా గ్రామాల్లో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షలతో ఆందోళన చెందుతున్నరు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలు కావడంతో కన్నీరు పెట్టుకుంటున్నారు.వ్యవసాయ పొలాలకు సరైన దారులు లేకపోవడం కోసిన పంటను సైతం ఇంటికి తెచ్చుకునే పరిస్థితి లేదు.సొయా పంట కోతకు వచ్చి 15 రోజులు అవుతున్న వర్షాల కారణంగా పంటలు కోయలేని పరిస్థితి ఏర్పడింది భారీ వర్షాల కారణంగా వ్యవసాయ క్షేత్రాలలోనే సొయా పంట ఉన్న చోటే మొలకత్తుతున్నాయి.దీంతో ఎం చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. అడపా దడప రైతుల గురించి మాట్లాడే రాజకీయ నాయకులు రైతులు కన్నీరు పెడుతున్న పాత్తలేకుండా పోయారని విమర్శలు చేస్తున్నారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్ట పోయిన రైతులకు పంట నష్ట పరిహారం వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టండి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణ పనులు పునః ప్రారంభించాలని జిల్లా సీపీఎం నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కోరారు. మంగళవారం తుమిడిహెట్టి ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన ఆయనను సీపీఎం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లోని 127 గ్రామాల 1.66 లక్షల ఎకరాలకు సాగు. తాగునీరు అందించే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కూశన రాజన్న, దుర్గం దిన్కార్, కార్తీక్ తదితరులు ఉన్నారు.





## భూ భారతి పెండింగ్ దరఖాస్తులు

# త్వరగా పరిష్కరించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
భూ భారతి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఈ నెల చివరి వారంలోగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసిల్దార్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అనలు చేస్తున్న భూ భారతి కార్యక్రమం ద్వారా రైతులు, దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా , దరఖాస్తుల పరిశీలన లో అలసత్వం వహించకుండా వేగంగా ముందుకు సాగాలని, ఆయా మాడ్యూల్ లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎన్ని పరిష్కారం, ఎన్ని పెండింగ్, నోటీసులు ఇచ్చిన వాటి క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ, తదితర వాటిపై ఆరా తీసి గడువులోగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా తహసీల్దార్ల వద్ద పెండింగ్ ఉన్న వివరాల తీరును ఆరాతీసి వాటి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సాదాబైనామా, పి ఓ టీ లకు సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన ప్రక్రియ జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్ర స్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని, రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు భూ భారతి కింద వచ్చిన దరఖాస్తుల పురోగతి పై సమీక్షించి నోటీసులు జనరేట్ చేసి సర్వే చేసిన వివరాలను అడిగి తెలుసుకొని ఈ ప్రక్రియ ను రెండు టీములుగా ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రాజేశ్వర్, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





## భీం పోరాట స్ఫూర్తి అందరిలో రావాలి

**బోథ్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడుతూ ప్రాణాలు వదిలిన ఆదివాసీ ఆరాధ్య దైవం కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన ఆదివాసీ ఆరాధ్య దైవం కొమురం భీం జ్ఞాపకార్థం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 25 కోట్లతో మ్యూజియం నిర్మించారని గుర్తుచేశారు. మావ నాటే మావ రాజ్ కలను సాకారం చేసి వారి గ్రామాల్లో వారికే అధికారం ఇచ్చిన ఘనత కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వణికించిన ఉరుములు

**కుభీర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండలంలో మంగళవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి జనాలు ఉలిక్కిపడ్డారు. కుండపోతగా కొద్దిసేపు వర్షం దంచి కొట్టింది. రాత్రి కురిసిన వర్షం 46ఎంఎంగా నమోదైంది. కరెంటు లేకపోవడం, ఉరుముల చప్పుడుకు జనాలు భయంభయంగా పగడిపారు.

# ఘనంగా కొమురంభీం వర్ధంతి వేడుకలు

**లోకేశ్వరం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వర్ధంతి వేడుకలను జరిపారు.ముందుగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లోకేశ్వర సంఘ సభ్యులు మాట్లాడుతూ... ఆదివాసీల వంశవృక్షానికి, ఆత్మ గౌరవ ప్రతీక, వేగుచుక్క పోరాటమే తప్ప వెన్ను చూపని యోధుడు అయినటువంటి కొమరం భీమ్ ఆదివాసి నాయక పోడ్ల అభ్యున్నతి ధ్యేయంగా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆనాడు నిజం నవాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన సింహస్వప్నంలో నిదురించాడని వారు అన్నారు. అలాగే జల్ జంగల్ జమిన్ పై హక్కుల కోసం నిజం సర్కార్ పై సాయుధ పోరాటం చేసి వీర మరణం పొందిన కొమురంబీమ్ వర్ణంతిని రాష్ట్ర



పండుగగ ప్రభుత్వం ఈనెల 7-10-2025 ప్రకటించిన సందర్భంగా సంఘ సభ్యులు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అన్నారం గంగాధర్,బండారి గంగాధర్,నీలగిరి గంగాధర్, గోనెటి జగదీష్,మెట్టు నరేష్, గోనేటి భోజన్న,సంఘ సభ్యులు ఆయా గ్రామాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోనాలలో కొమరం భీంకు ఘన నివాళులు

**బోథ్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
సోనాల మండల కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం, అమరజీవి కొమరం భీమ్‌కు 85 వ వర్ధంతి సందర్భంగా ఆదివాసీలు, వివిధ సంఘాల. పార్టీల నాయకులు చౌరస్తాలో గల భీమ్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆదివాసి నాయ కుడు మేస్రం భూమన్న మాట్లాడుతూ నేడు ఆదివాసీలు ఈ స్థాయిలో ఉండడానికి కారణం కొమరం భీమ్ యొక్క స్ఫూర్తి



అని 1930లో భీమ్ ఇతర గోండు నాయకులతో కలిసి హైదరాబాద్ రాచరిక రాష్ట్రంలో నిజాం భూస్వాములకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు నాయకత్వం వహించి నైజాం సర్కారును పరిగెత్తించి నా కొదమ సింహం అని, జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. జుగ్నక్ మారుతి మాట్లాడుతూ ఆదివాసులు హక్కులను కొమరం భీం స్ఫూర్తితో రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లో పొందుపరిచారని కొన్ని ఆదివాసి చట్టాలు ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో రాయి సెంటర్ సార్ మేడి తోడసం లక్ష్మణ్, ఆత్రం గంగాధర్, కోవ కిషన్, ఇస్రు, భీమరాజు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై మనువాద శక్తుల దాడి అమానుష చర్య

**లోకేశ్వరం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
కుల వివక్ష వ్యతిరేక సంఘం( కెవిపిఎస్) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జోహాపూర్ గ్రామంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు భారత దేశ అత్యున్నత న్యాస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని (కెవిపిఎస్)జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి డి.పోశెట్టి మాట్లాడుతూ... ఈ దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలికి పాటుకు గురిచేసిందన్నారు.ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్‌ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగా చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండామతం, దేవుళ్ళు, సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీలు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేను పూజించాలని చెప్పే భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులు పెరిగి దాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మూతన్న, గజ్జన్న, శ్రీనివాస్, చిన్నన్న, సాయన్న పాల్గొన్నారు.





### కలెక్టరేట్‌లో ఘనంగా

## వాల్మీకి జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచం ఉన్నంత వరకు వాల్మీకి రచించిన రామాయణం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు శ్యామలా దేవి, రాజేశ్వర్, సబ్ కలెక్టర్ యువరాజ్, అదనపు ఎస్పీ కాజల్ సింగ్, శిక్షణ కలెక్టర్ సలోని, బీసీ శాఖ అధికారి రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయుడు వాల్మీకి

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.






## విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు మెరుగైన

# విద్యుత్ సేవలు అందించాలి

**విద్యుత్ శాఖ అధికారుల సమావేశంలో టీజీ ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**



**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలని టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులతో, ఆ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో విద్యుత్ వినియోగంపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం, విద్యుత్ స్థంబాల స్థాపన, తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు. అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రాణాలకలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు, మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ మరమ్మత్తులు, విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి నగర్‌లో వాల్మీకి జయంతి

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని వాల్మీకి నగర్ కాలనీవాసులు వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలయెహో నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గాలి నర్సింగ్, జెట్టి నారాయణ, ఎల్లుళ్ల సునిల్ మాట్లాడుతూ.. హిందువులందరూ ఆదర్శమూర్తిగా భావించే శ్రీరాముని చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన వాల్మీకి మహర్షి పేరు తమ కాలనీకి పెట్టుకున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. ఇకముందు కూడా ప్రతి సంవత్సరం వాల్మీకి జయంతి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్లుళ్ల అనిల్, చెదల శ్రీనివాస్, సహరే మహేష్, స్వామి, రాజు, ఎల్మెల్వార్ అనిల్, బగన్వార్ హరి, ఠాకూర్ సోనాల్, సాయి, సూరజ్ పాల్గొన్నారు.

# అప్పుడే ఎండ.. వెంటనే వాన

**మామడ, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

అహర్నిశలు కష్టపడి పండించిన మొక్కజొన్న, సోయా పంటలు చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు పడుతున్న బాధలు వర్ణణాతీతం అనే చెప్పవచ్చు. గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా మొక్కజొన్న పంట తడిసి ముద్దవుతుంది. రైతులు ప్రతిరోజు రోడ్డుకు ఇరువైపులా ఆరబెట్టిన మొక్కజొన్న వద్దే ఉంటూ టార్పాలిన్ కవర్లు కప్పి ఎండ వచ్చిన సమయంలో తీస్తున్నారు.మరల ఆకాశం లో మబ్బులు రావడంతో మళ్లీ మొక్కజొన్న వద్దకు వెళ్లి కవర్లు కప్పుతున్నారు.ఇలా నెలరోజుల నుంచి ఇదే దుస్థితి నెలకొంది. ఇప్పటికి 10 శాతం మంది మాత్రమే అమ్ముకున్నారు. మిగతా రోడ్లపైనే మొక్కజొన్నను ఆరబెట్టి నానా అవస్థలు పడుతున్నామని.. కళ్ళ లో నీళ్లు తిరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సమయంలో ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# భారీ వర్షానికి తడిసిన సోయా, పత్తి

**కుభీర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండలంలో ఆయా గ్రామాలలో గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో చేతికి వచ్చిన సోయా మరియు పత్తి పంటలు పూర్తిగా నీట మునగాయి. దింతో ఈ ఏడాది ముందుగానే రైతులు సరియైన సమయంలో అనుకూలంగా వర్షలు కురావడంతో మండలంలో ఉన్న అన్ని గ్రామాల రైతులు తమ తమ వ్యవసాయ క్షేత్రంలో పత్తి సోయా విత్తనాలను విట్టుకోవడం జరిగింది. ఈసారి పంటలకు సరియైన వర్షాలు కురావడంతో సోయా పత్తి మొలకులను చూసి రైతులు మురిసిపోయారు. ఒక్కసారిగా సోయా పత్తి ఖాతా పుత దశలో మంచి వర్షలు కురావడంతో ఈ సారి మంచి దిగుబడులు వసాయన్న గంపేడు అశతో ఉండగా చివరిగా సోయా కోత దశకు సమయంలో ఏకాదటిగా నెల రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షలు కురవడంతో రైతులకు మళ్ళీ



నిరాశనే మిగిలిందని కంటి తడి పెట్టు కోవడం జరిగింది. దీంతో కొందరు రైతులు వ్యవసాయ క్షేత్రంలో సోయా కోసి కుప్పలు వేయగా వర్షానికి పూర్తిగా తడిసి పోయాయి. తడిసిన సోయా కాయల్లో నుంచి మొలకలు రావడంతో పెట్టు బడులు కూడా నిడకుండా పోతున్నయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఎకరానికి దాదాపుగా 20నుంచి 30వేల వరకు ఖర్చు చేసి కూడా ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వం పంట క్షేత్రాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని మండల రైతులు కోరుచున్నారు.



## బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో అమలు చేస్తున్న బాలశక్తి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశలో భాగంగా జిల్లాలోని కేజీబీవీలలో విజయవంతంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలుపరిచామని అన్నారు. అదేవిధంగా జెడ్పీ పాఠశాలల్లో రెండో దశలో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు పూర్తి చేసిన వైద్య పరీక్షల వివరాలు మండలాల వారిగ సమీక్షించారు. విద్యార్థులందరికీ రక్తహీనత, థైరాయిడ్, పోషక లోపాల గుర్తింపు, తదితర వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో లోపాలు గుర్తిస్తే, వారికి ప్రత్యేక పోషక ఆహారంతో పాటుగా అవసరమగు మందులను అందివ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, వారి ఆరోగ్య స్థితిగతుల్లో మార్పు వస్తుందో, లేదో చూడాలన్నారు. అన్ని వివరాలు వారి హెల్త్ కార్డుల్లో నమోదు చేస్తూ ఉండాలన్నారు. విద్యార్థుల పోషకులతో సమావేశాలు నిర్వహించినప్పుడు వారి ఆరోగ్య విషయాలు పోషకులకు వివరించాలన్నారు. ఒత్తిడిని అధిగమించుట, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మానసిక ఆరోగ్యం, తదితర అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు అధికారులు బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వయంగా బ్యాంకులకు విద్యార్థులను తీసుకువెళ్లి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, సామాజిక అంశాలపై విద్యార్థులకు అన్ని వివరాలు తెలిసేలాగా ప్రభుత్వ కార్యాలయాలకు, వైజ్ఞానిక యాత్రలకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ భోజన్న, డిఆర్డివో విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ రాజేందర్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులకు రక్షణ కల్పించాలి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

**పార్టీ ఆధ్వర్యంలో భీం విగ్రహానికి నివాళ్ళు**

**సీజేఐ పైన దాడి హేయమైన చర్య**

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసుల హక్కులకు రక్షణ కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కొమురం భీం చౌక్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.. జల్ జంగల్ జమీన్ పోరాటం నిర్వహించి అమరులైన కొమరం భీమ్ ఆశయాలు నేటికీ నెరవేరలేదని అన్నారు. ఇప్పటికీ ఆదివాసులను తమ భూముల నుంచి, తమ ఊర్ల నుంచి వెళ్ళగొడుతున్నారని ఆరోపించారు. అటవీ శాఖ దాడులు దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని గ్రామాలలో రోడ్డు సౌకర్యం గాని ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం గాని ఇతర అభివృద్ధి కార్యక్రమాల్ని పూర్తిగా అటవీ శాఖ వారు అడ్డుకుంటున్నారన్నారు. షెడ్యూల్లో ఉన్నటువంటి ఏరియాలో కూడా జనరల్ రిజర్వేషన్స్ తీసుకొచ్చి ఆదివాసులను ప్రజాప్రతినిధులను రాకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు.



ఆదివాసుల హక్కుల కోసం సీపీఎం పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహించాలని దీక్షలకు పూనుకున్నారన్నారు.

**సీజేఐ పైన దాడిని ఖండిస్తున్నాం...**

కొమరం భీమ్ కోరుకున్నటువంటి సామాజిక న్యాయం ఈ దేశంలో ఇంకా అమలు జరగడం లేదని అన్నారు. దానికి మంచి ఉదాహరణ సోమవారం సుప్రీంకోర్టు సిజేఐపైన జరిగిన దాడే అన్నారు. మతోన్మాది ఒక లాయరు బూటును సీజేఐ పైన విసరడం ఇది యావత్ భారతదేశం మీద జరిగినటువంటి దాడిగా మన పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిని పరిగణంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో దళితులు ఒక అత్యున్నతమైనటువంటి పదవిని అలంకరించడమేంటి అనేటటువంటి కుట్ర తోటి, కుళ్ళు బుద్ధి తోటి ఆయన మీద దాడి చేశారన్నారు. కావున ఈ దేశం అందరిదీ ఈ దేశంలో లౌకిక దేశం లౌకిక భారత రాజ్యాంగం ద్వారా నడుస్తున్నటువంటి ఈ దేశంలో కొంతమంది భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచేలాగా నేడు వ్యవహరించడం మంచిది కాదన్నారు. సిజేఐ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. దాడి చేసిన ఆ లాయర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి జీవితాంతం నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు లంక రాఘవులు బండి దత్తాత్రి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మంజుల, ఆర్ సురేందర్, ఎన్ స్వామి, నాయకులు అగ్గిమల్ల స్వామి, ఆరిఫా బేగం, కే ఆశన్న, నగేష్, దేవిదాస్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో విజయం దిశగా ముందుకు సాగాలి

**అందరి అభిప్రాయం మేరకు పార్టీ అభ్యర్థుల ఖరారు**
**ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**లోకేశ్వరం, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తులు, పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి.అందరి అభిప్రాయం మేరకే బిజెపి పార్టీ అభ్యర్థులను ఖరారు చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం భైంసా: పట్టణం లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో బాసర,లోకేశ్వరం , ముధోల్,తానూర్, మండలాల బిజెపి నాయకులతో వేరు వేరు గా సమావేశాలు ఏర్పాటు చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.కలిసి కట్టుగా ఉండి అన్ని చోట్ల బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కష్ట పడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ తప్పకుండా గుర్తింపు ఇస్తుందన్నారు.నియోజకవర్గం లోని అన్ని జడ్. పి. టి. సి. లు, ఎం.పి.పి. స్థానాలను కైవసం చేసుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రతి మండలానికి జడ్.పి.టి.సి. అభ్యర్థులు ముగ్గురు చొప్పున ఖరారు చేసి పంపించడం జరుగుతుందని, ఎం.పి.టి.సి. అభ్యర్థుల ఎంపిక తీరు ఆదే విధంగా ఉంటుందన్నారు. సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకు టికెట్ లు ఖరారు చేస్తామన్నారు.కార్యక్రమం లో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయుడు వాల్మీకి**

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

రామాయణం మహాకావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన ఆది కవి మహర్షి వాల్మీకి, మానవ సంబం ధాలను వాటి విలువలను ప్రజలకు వివరించారని కొనియాడారు. బందిపోటుగా జీవనం ప్రారంభించిన వాల్మీకి ఋషిగా మారి మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించారని ప్రతి ఒక్కరు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రామాయణంలో పొందు పరిచిన మానవ సంబంధం, బంధాల విలువలను అనుసరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, రెవిన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ వసంత్, సీనియర్ అసిస్టెంట్ ఈ రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్లు బి విమల రాణి, పి పున్నం చందర్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాం బాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచే ఎర్రజెండాను ఆదరించాలి

**సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి**

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**




ప్రజల కష్టసుఖంలో పాల్గొంటూ, ఈ సమస్య వచ్చిన ప్రజల ముందు వాలేది ఎర్రజెండా నాయకులేనని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పోటీ చేస్తోందని వెల్లడించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతున్న సీపీఐ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ల కోసం సీపీఐ పార్టీ చేసిన పోరాటంను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు నళిని రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు, ఝాన్సీ, ఆయా మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ల చెరువుకు గండి.. పంట పొలాల్లోకి నీళ్లు



**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలం విట్టోలి గ్రామ సమీపంలో గల రాళ్ల చెరువుకు గండి పడింది. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతంలోని వరద నీరు వచ్చి రాళ్ల చెరువులో చేరింది. దీంతో రాళ్లచెరువుకు గండిపడి పంట పొలాల్లోకి నీళ్లుచేరి కోతకు వచ్చిన సోయా, పత్తి, వరి పంటలు నీట మునిగాయి. చెరువులోని మీరంతా వృధాగా పోతున్నాయి. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు నిండు కుండలా మారాయి. గ్రామాల్లోని చెరువులు నిండిపోయి ప్రమాదకరంగా మారినాసంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువుల పరిస్థితి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి. అధికారులు మాత్రం చెరువుల పరిస్థితిని చూడకపోవడం వల్లనే ఇటువంటి ప్రమాదాలు సంభవించి రైతులకు నష్టం వాటిల్లుతున్నదని పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గండిపడటంతో పంట పొలాల్లో నీరు చేరి నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# యూరియా కోసం రైతుల పాట్లు

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

యూరియా కోసం రైతన్నల తండ్లాటలు కొనసాగుతూనే ఉన్నాయి. పంటను కాపాడుకునేందుకు అన్నదాతలు పడరానిపాట్లు పడుతున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో కురిసిన వానలతో పత్తి పంట బాగా దెబ్బ తిన్నది. చేనుల్లో నీరు నిలువడంతో రైతులు పంటను కాపాడుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పంట ఎదుగుదల కోసం యూరియాను వినియోగిస్తున్నారు. అధికారులు డిమాండ్‌కు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మంగళవారం ఉదయం తలమడుగు మండలం కుచిలాపూర్‌కు యూరియా స్టాక్ వచ్చిందని తెలుసుకున్న రైతులు.. పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డుతో లైనులో నిలబడ్డారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రామాయణం మహాకావ్యాన్ని రచించిన ఋషిని గౌరవించటానికి ప్రతి సంవత్సరం వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహిస్తున్నామన్నారు. వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో ఆదికవి (మొదటి కవి) రామాయణ రచయితగా గౌరవిస్తూ ఆయనను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. అన్నారు. వాల్మీకి చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సతేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎండి ఆసీఫ్, సీనియర్ పిఓ సత్యనారాయణ, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ముధోల్‌లో ఘనంగా వాల్మీకి జయంతి

**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లో మంగళవారం ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. మహర్షి వాల్మీకి , తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది, ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు. మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ భూమేష్, బీజేపీ మండల అధ్యక్షులు పోతన్న, నాయకులు జీవన్, టి. రమేష్ విట్టల్,సాయి ప్రసాద్,పోతన్న, గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**జోడేఘాట్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల ఆరాధ్య దైవం, అమరజీవి కుమ్రంభీమ్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్, ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కెరమెరి మండలం జోడెన్ ఘాట్‌లో ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ 85వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, కుమ్రంభీమ్ మనుమడు కుమ్రం సోనే రావు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గిరిజన సంప్రదాయబద్ధంగా జండా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కుమ్రంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సమాధి వద్ద నివాళులు అర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుమ్రంభీమ్ మనుమడు కుమ్రం సోనే రావు దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల అభివృద్ధికి, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ అని అన్నారు. భీమ్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమంలో ముందుకు సాగుదామని తెలిపారు. కుమ్రంభీమ్ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. కుమ్రంభీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చేందుకు హట్టి నుండి జోడెన్ ఘాట్ వరకు ఉచితంగా ప్రయాణించేందుకు బస్సులు నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మధుర జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం

**కాసిపేట, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లంపల్లి, సోమగూడెం రహదారి మధ్యలోని మధుర జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బెల్లంపల్లి వైపు నుంచి సోమగూడెం వైపు ట్రాలీ వస్తుండగా వెనుకాల మరో వాహనం ఎర్టిగా రెండు వాహనాలు వెళ్తుండగా పశువులు అడ్డురావడంతో ట్రాలీ, ఎర్టిగా వెనుకాల వైపు నుంచి ఢీ కొన్నాయి. దీంతో ఎర్టిగా వాహనంలో ఉన్న వారితో పాటు ట్రాలీలో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ ఆంజనేయులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అంబులెన్స్ ద్వారా 108 సిబ్బంది సంపత్, రవి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు.

## రాజుర గ్రామంలో వైభవంగా పౌర్ణమి వేడుకలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామంలో మంగళవారం రాత్రి ఆశ్వయుజ పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. మహిళలు యువతులు పెద్దఎత్తున పాల్గొని డీజే పాటలకు నృత్యాలు చేశారు. చుట్టూ పక్కల గ్రామాల వారు తరలి వచ్చి తిలకించారు. ప్రతి ఏటా ఆశ్వయుజ పౌర్ణమి నాడు ఇదే విధంగా ఆడి పాడుతూ సంబరంగా పౌర్ణమి వేడుకలు జరుపుకుంటారని గ్రామస్థులు తెలిపారు. కాగా దీపావళికి ఈ గ్రామంలో బులాయి వేడుకలు జరుగుతాయి. జిల్లాలోనే అత్యంత వైభవంగా బులాయి వేడుకలు జరుపుతారని రాజురా గ్రామానికి పేరుంది.

# నిబంధనలు పాటించని వ్యాపారుల లైసెన్సులు రద్దు చేస్తాం

## అనుమతి లేకుండా టపాసులు విక్రయించొద్దు
## మంచిర్యాల డీసీపీ భాస్కర్



**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల ప్రజలు దీపావళిని ఆనందోత్సాహాలతో ప్రమాదాలు జరగకుండా జరుపుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంగళవారం టపాసుల విక్రయదారుల హోల్ సేల్స్ యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా బాంబులను విక్రయంచరాదని హెచ్చరించారు. నిబందనలు పాటించని వారి లైసెన్సులన రద్దు చేస్తామన్నారు. విక్రయదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, 16 వరకు అనుమతులు ఇస్తామన్నారు. ముందస్తుగా టపాసుల దుకాణం ఏర్పాటు చేసుకునే స్థల యజమానితో ఒప్పందం చేసుకొని ఒప్పందం ప్రకారం గ్రామ పంచాయతీ, మున్సిపల్ పరిధిలో అందరి అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. టపాసుల దుకాణ సముదాయంలో పార్కింగ్ స్థలాన్ని విధిగా ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని మాపక శాఖ ? అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా టపాసు దుకాణాలు జనావాసాలకు దూరంగా ఉండాలని, నిబందనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ ప్రమోద్‌రావు,రూరల్ సీఐ అశోక్, ఎస్సైలు, ఏఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి



**నార్నూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ హక్కులకై నైజాం సర్కారుతో పోరాడిన ఆదివాసీ ముద్దుబిడ్డ కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేయాలని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ ఆకాంక్షించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో కుమ్రం భీం 85వ వర్ధంతిని నిర్వహించారు. కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమ్రం భీం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎస్ఐ అఖిల్, నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మాడవి మాన్కు, సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావు, పీసా చట్టం కోఆర్డినేటర్ రాథోడ్ సికిందర్, మాజీ జడ్పిటిసి హేమలత, జై భారత్ జిల్లా కోఆర్డినేటర్ పేందోర్ దీపక్, నాయకులు మహేందర్, ప్రకాష్, రాథోడ్ దేవి కా బాయ్, బానోత్ ప్రణీత, చంద్రశేఖర్, సుల్తాన్ ఖాన్, సయ్యద్ ఖాసిం, రాథోడ్ సుభాష్, తదితరులు ఉన్నారు.



## జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించండి


**బోథ్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బోథ్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కుమ్మరి విజయ్ కుమార్, ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్‌తో కలిసి మంగళవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డికి వినతి పత్రం అందించారు. మొదట న్యాయశాఖ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాపిరెడ్డికి విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన న్యాయశాఖ కార్యదర్శిని కోరారు. ముఖ్యంగా జూనియర్ న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను త్వరగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై న్యాయశాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు కుమ్మరి విజయ్ కుమార్ తెలిపారు.

## కొమురం భీం స్ఫూర్తితో పోరాడుదాం

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాడిన కొమురం భీం ఆశలను నెరవేరుద్దామని ఆదివాసి జిల్లా నాయకులు వెంకయ్య గారి భూమయ్య అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కొమురం భీం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొమురం భీం, రాంజీ గౌడ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివాసుల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు వెళ్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, రాజేందర్, సాయన్న భోజన్న పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలను తరలిస్తే ఆందోళన చేస్తాం

**సిర్పూర్ (టి), అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని 18 ఎకరాల విస్తీర్ణం లో ఉన్న గురుకులం పాఠశాలను వేరే చోటికి తరలిస్తే ఆందోళన చేపడుతామని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురుకులం పాఠశాలను మంగళవారం సందర్శించారు. అప్పటికే గేటుకు తాళం వేసి ఉండడంతో ప్రధాన గేటు వద్దనే మాట్లాడారు. పాఠశాలలో కొన్ని గదులు బాగున్నాయని అన్నారు. వాటికి తోడు మరికొన్ని ప్రత్యామ్నాయ షెడ్లు ఏర్పాటు చేసినట్లయితే ఇక్కడే విద్యార్థుల కు విద్యాబోధన చేయవచ్చన్నారు. పాఠశాలను తరలిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర రీజినల్ కో ఆర్డినేటర్ అరుణకుమారితో మాట్లాడారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు పార్టీ బీ-ఫాం టికెట్లు ఎవరు ఇస్తారని విలేకరులు ప్రశ్నించగా పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు భీ-ఫాంలు అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలి

## కొమ్రం భీంను ప్రజలు ఎన్నటికీ మరువలేం

### భీం వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం చూపిన పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కొమురం భీం వర్ధంతి కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదిమ గిరిజన కొలం సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన కోడప సోనేరావును కలెక్టర్, ఎస్పీలు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ మేరకు కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ... ఆదివాసీల హక్కుల కోసం పోరాడి, ప్రాణత్యాగం చేసిన కొమురం భీంను ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఆదివాసులు తమ పిల్లలను చదివించి ప్రయోజకులుగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కాజల్ సింగ్, డి.ఎస్.పి జీవన్ రెడ్డి, ఆదివాసీ నాయకులు రామ్ రామ్ కిషన్, కొడప సోనే రావు, తానాజీ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన

# టీఎన్జీవో ఉద్యోగులు

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఆర్గనైజేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సభ్యులందరికీ దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ సమన్వయంతో, నిబద్ధతతో పని చేసి ప్రజా సేవలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి కూడా రవికుమార్ నాయకులు గడ్డం శ్రీనివాస్ మోహన్ రెడ్డి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారికి సన్మానం



**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** నూతనంగా నిర్మల్ జిల్లా డీఎస్డీవోగా నియమితులైన దయానంద్ ని నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించారు. బీఏఎస్ స్కూల్స్‌కు రావాల్సిన బకాయిలను గురించి వివరించరు. కార్యక్రమంలో నాగభూషణ్, లెలీనా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు



**లక్షెట్టిపేట, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** మున్సిపాలిటీలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ... సమాజానికి కొమురం భీమ్ చేసిన సేవలను, పోరాటాలను స్మరిస్తూ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించడం జరిగిందన్నారు. చివరకి కుర్దు పటేల్ అనే నమ్మక ద్రోహి ఇచ్చిన తప్పుడు సమాచారంతో జోడేఘాట్ అడవుల్లో మరణించడం జరిగిందని అని గుర్తు చేసారు. కార్యక్రమములో మేనేజర్ కే. రాజశేఖర్, ఆర్.ఐటి. రాజశేఖర్, టిపిఎస్ శ్యామ్ సుందర్, సానిటరీ ఇన్స్పెక్టర్, రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువులో పడి ఇద్దరి మృతి

## అన్నను కాపాడే యత్నంలో తమ్ముడు

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** అన్నను కాపాడే ప్రయత్నంలో అన్నతో పాటు తమ్ముడు కూడా ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్లితే.. నాయుడు వాడకు చెందిన నరేష్ అనే యువకుడు ఇంట్లో జరిగిన చిన్న వివాదంతో మానసిక ఒత్తిడితో పట్టణంలోని బంగల్ పేట్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నం చేశాడు. సమాచారం తెలిసిన వెంటనే తమ్ముడు నవీన్ అన్నను కాపాడేయత్నంలో చెరువులో దూకాడు. దీంతో ఇద్దరు అన్నదమ్ములు చెరువులో జల సమాధి అయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎడ్‌బిడ్‌లో ఘనంగా

# కొమురం భీం వర్ధంతి




**ముథోల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో మంగళ వారం నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో కొమురం భీమ్ 85 వ వర్ధంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్ జమీన్ జంగిల్ నినాదంతో కొమురం భీం ఆదివాసీల తరపున అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఆదివాసీలకు ఆనాడే పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారని, ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఆనాడు నిజాం పాలనకు వ్యతిరేకంగా విరచిత పోరాటాన్ని కొమురం భీం చేశారాణి తెలిపారు. నాయకులు మాజీ సర్పంచ్ నిమ్మ పోతన్న,దత్తత్రి, భూమన్న రాం చందర్ రెడ్డి,ఉదయ్, సాయినాథ్, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్‌పై ఆగ్రహం

# సదస్సును బహిష్కరించిన రైతులు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సును రైతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, సీసీఐ ద్వారా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని పేర్కొన్నారు. నిరక్షరాస్యులైన రైతుల వద్ద స్మార్ట్ ఫోన్‌లు లేవని, మారుమూల గ్రామాలకు సిగ్నల్‌లు సైతం సరిగా రావడం లేదని వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఎక్కడ ఉంటాయని, స్మార్ట్ ఫోన్లు ఎలా వాడాలో కూడా తెలియదని, ఇప్పుడు కొత్త నిబంధనలు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని బజార్‌హత్నూర్ వ్యవసాయ అధికారికి రైతులు వినతిపత్రం అందించారు.





# ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి జయంతి

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** వాల్మీకి మహర్షి రచనలు సమాజానికి ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తాయని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి రాసిన గ్రంథాలు వేదాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఉపేందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు. మంగళవారం లక్ష్మణ్ చందా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పదో తరగతి విద్యార్థులకు మంచి మార్కులు తెచ్చుకునే విధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొమురం భీంకు ఘనంగా నివాళి

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలోని చైన్ గేట్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం కొమురం భీం విగ్రహానికి పూలదండ వేసి 85వ వర్ధంతిని జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసీ ముద్దుబిడ్డ, నిజాం సర్కార్ తో విరోచితంగా పోరాడి అమరుడైన నాయకుడి ఈ వర్ధంతి సందర్భంగా ఆ పోరాట యోధుడికి ఇవే మా ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, రవి బాబూలాల్ గంగయ్య పాల్గొన్నారు.

# చిరుతపులి దాడిలో ఆవు మృతి





**బోథ్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)** మండలంలోని నిగిని అటవీ ప్రాంతంలో గత రెండు రోజుల క్రితం చిరుత పులి దాడిలో ఆవు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిగిని అటవీ ప్రాంతంలో దుర్వా గంగారాంకు చెందిన ఆవు మేత మేస్తుండగా పులి దాడి చేయడంతో ఆవు మరణించిందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించినట్లు తెలిపారు. కాగా ఆవు పై దాడి చేసింది చిరుత పులినా లేదా పెద్ద పులినా తెలుసుకోవడానికి అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే గత కొన్ని రోజులుగా పులి సంచరిస్తుంది అన్న విషయం తెలియడంతో అటవీ సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే ఈ విషయం పై అటవీ శాఖ అధికారి ప్రణయ్‌ను వివరణ కోరగా అటవీ ప్రాంతంలో అమర్చిన ట్రాప్ కెమెరాలను పరిశీలించామని, చిరుత పులిగా నిర్ధారణ అయిందని తెలిపారు. పులి దాడిలో మృతి చెందిన ఆవుకు నష్టపరిహారం అందజేస్తామని అన్నారు. అంతేకాకుండా అటవీ సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు పొలం పనుల కోసం వెళ్లేవారు గుంపులు గుంపులుగా వెళ్లాలని అన్నారు. అటవీ జంతువులను వేటాడం కానీ, వ్యవసాయ పొలాల్లో విద్యుత్ కంచెను ఏర్పాటు చేయరాదని విద్యుత్ కంచె ఏర్పాటు చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.





### పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా

# పకడ్బందీగా నిర్వహించాలి

### మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ల స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ల పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నామినేషన్ చివరి తేదీ 5 గంటలలోగా కార్యాలయాలలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు అందించి వారి నుండి నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. ఎన్నికలలో ప్రచార ప్రక్రియకు సంబంధించిన అంశాల ధరల పట్టికను అభ్యర్థులకు అందించాలని, వాహనాలు, సభలు, సమావేశాలకు సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించే సమయంలో జాగ్రత్త వహించాలని, సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, అభ్యర్థుల క్రిమినల్ రికార్డు వివరాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఫారం 2,5,6,9, ఇతర సంబంధిత ఫారములు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల పరిశీలనలో పారదర్శకంగా వ్యవహరించాలని, అభ్యర్థులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిబంధనలకు లోబడి పరిశీలించాలని తెలిపారు. 1995 సంవత్సరం తర్వాత ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగిన అభ్యర్థులు పోటీకి అనర్హులని తెలిపారు. పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లకు గుర్తింపు కార్డుల జారీలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### కొమురం భీమ్

## ఆశయ సాధనకు కృషి చేయాలి

**తలమడుగు, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
కొమురం భీమ్ ఆశయాలను గెలిపించాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు జంగాల పోచ్చన్న పేర్కొన్నారు. తలమడుగు మండల కేంద్రంలో కొమురం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షులు జంగాల పోచ్చన్న మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ మన గ్రామంలో మనమే రాజులా జీవించాలని కొమురం భీమ్ ఆశపడ్డారని.. ఆయన ఆశయ సాధనకై ఆదివాసీలంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ ధర్మ, తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ భుజంగరావు, పెందుర్ మాధవ రావు, నరేందర్, చంటి, అనిల్, ప్రభాకర్, భీమ్రావు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐపై దాడి యత్నం ప్రజాస్వామ్యంపై దాడి

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై ఒక కేసు విషయంలో న్యాయవాది చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్ అన్నారు. సీజెఐపై దాడిని ఖండిస్తూ మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ మాట్లాడు తూ... సీజెఐపై దాడి యత్నం దురదృష్టకరమని, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన హేయమైన చర్యగా భావిస్తున్నామని. దాడికి యత్నించిన సంబంధిత న్యాయవాదికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నామని, ఆయన చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకిచ్చే పరిహారాన్ని రూ. 30 లక్షలకు పెంచే యోచనలో ఆర్‌బిఐ

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
ఆర్థిక లావాదేవీలు, వివిధ రకాల ఆర్థికేతర సేవలనందించే బ్యాంకుల నుంచి ఏవైనా లావాదేవీలు, సేవలకు సంబంధించి ఇబ్బందులు ఏర్పడినా, లోపాలు ఉన్నా అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేసే వీలుంటుంది. ఇటువంటి కేసుల్లో బ్యాంకింగ్ లోపాల వల్ల ఖాతాదారులు నష్టపోతే వారికి కొంత పరిహారం లభిస్తుంది. తాజాగా భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) బ్యాంకింగ్ అంబుడ్‌మన్ బాధిత బ్యాంకు కస్టమర్లకు ఇచ్చే పరిహారాన్ని రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదించింది. అంబుడ్స్‌మన్ పథకాన్ని బలోపేతం చేయడానికి, కస్టమర్ సంతృప్తిని పెంచే ప్రయత్నంలో భాగంగా ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. పరిహారంతో పాటు ఫిర్యాదు చేసినవారు ఎదుర్కొన్న వేధింపులకు, వెచ్చించిన సమయానికి రూ. 3 లక్షల వరకు అందించే అధికారం కూడా అంబుడ్స్‌మన్‌కు ఉంటుందని ఆర్‌బీఐ తెలిపింది. ప్రస్తుత ఇది రూ. లక్ష వరకు ఉంది. ఇదే సమయంలో రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకుల కస్టమర్లు నవంబర్ 1 నుంచి బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌తో తమ ఫిర్యాదులు ఇవ్వొచ్చని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. కాగా, సాధారణంగా ఫిర్యాదు దాఖలు చేసిన 30 రోజుల వరకు బ్యాంకుల నుంచి ఎలాంటి స్పందన లేని సమయంలోనే వినియోగదారులు అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేయవచ్చు.



### అక్రమంగా తరలిస్తున్న

## పశువుల పట్టివేత

**ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనాన్ని చింతల మానేపల్లి పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి పశువులను అక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం గూడెం చెక్ పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు చేసి పశువులను తరలిస్తున్న ఐచర్ వ్యాన్ పట్టుకున్నారు. 27 పశువులు స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ గోశాలకు తరలించారు. చంద్రయాన గుట్టకు చెందిన షకీల్, డ్రైవర్ ఇర్ఫాన్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## యువకుడి బలవన్మరణం

**కుభీర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**



పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుభీర్ మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మచ్చన్ల గణేష్ 23అనే యువకుడు గత కొంత కాలం నుంచి ఎలాంటి పని పాట లేకుండా తిరుగుతూ మద్యానికి బనిసై జీవితంపై విరక్తి చెంది సోమవారం సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరు లేనిది చూసి పురుగుల మందు తాగి అపస్మరక స్థితిలో పడిపోవడంతో గమంచిన కుటుంబ సభ్యులు వెంటనే బైంసా అస్పత్రి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కుమ్రం భీం పోరాట పటిమను మరువలేం

### గోండ్ వీరుడి పోరాటాన్ని స్మరించుకున్న నేతలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
గోండు వీరుడు... ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ఆయా సంఘాల నాయకులు ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించి, ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీం చేసిన పోరాటాన్ని గుర్తించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే నని ఆదిలాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. అందుచేతనే ఆ మహనీయుడు ప్రాణాలర్పించిన జోడేఘాట్‌లోనే కోట్ల రూపాయలను వెచ్చించి ఆయన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసిన ఘనత గత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని గుర్తు చేశారు. కొమురం భీం వర్ధంతి సందర్భంగా పార్టీ శ్రేణులు, ఆదివాసీలతో కలిసి పార్టీ జిల్లా కార్యాలయం నుండి ఆదివాసి సాంప్రదాయ వాయిద్యాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు తమ సాంప్రదాయ నృత్యాలు చేయగా, జోగు ప్రేమేందర్ వారితో కలిసి స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. అదేవిధంగా జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన కొమురం భీం పోరాట పటిమ ఎన్నటికీ మరువలేనిదని, వారి ఆశయ సాధన కోసం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. భీం వర్ధంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ లోని భీం విగ్రహానికి కాంగ్రెస్ నేతలతో కలిసి భీం విగ్రహానికి పూలమామాలు వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అటు బీజేపీ నాయకులు సైతం కొమురం భీం వర్ధంతి కార్యక్రమాన్ని చేపట్టారు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ ఆధ్వర్యంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జల్.. జంగల్.. జమీన్... నినాదంతో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేసుకున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కలిసి కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొమురం భీం ఆశయ సాధన దిశగా పాలన సాగిస్తోందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరోవైపు సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి ఆధ్వర్యంలో సభ్యులు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.




బుధవారం । 8 అక్టోబర్ । 2025



# దీపికకి అండగా త్రిప్తి..

ఒకప్పుడు ఫిలిం ఇండస్ట్రీలో హీరోయిన్స్ ఒకరికొకరు మద్దతు ఇచ్చేవారు కాదు అని అనుమానాలు ఫ్యాన్స్ వ్యక్తం అయ్యేవి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను బట్టి చూస్తే.. హీరోయిన్స్ ఒకరికొకరు అండగా నిలుస్తున్నారు అని చెప్పవచ్చు. ఇటీవల జరిగిన ముంబై ఈవెంట్లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఏకంగా యంగ్ హీరోయిన్స్ తో చక్కగా కలిసిపోయి.. వారి క్రేజ్ కు దోహదపడిన విషయం తెలిసిందే. మరి కొంతమంది.. తోటి హీరోయిన్స్ కి ఏదైనా ఇబ్బంది వస్తే అండగా నిలబడడానికి కూడా వెనకడుగు వేయడం లేదు. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా దీపికకు ఇండస్ట్రీలో వ్యతిరేకత వెలువడుతున్న నేపథ్యంలో ఇప్పుడు త్రిప్తి డిమ్రి ఆమెకు సపోర్ట్ చేయడం వైరల్ గా మారుతోంది. దీంతో అసలేం జరుగుతోందో అర్థం కావడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా 'యానిమల్' సినిమాతో సంచలనం సృష్టించిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో హీరోయిన్గా దీపికా పదుకొనేను ఎంపిక చేసుకున్నారు. కానీ పని గంటలు. రెమ్యూనరేషన్ విషయంలో కాస్త విభేదాలు ఏర్పడడంతో దీపికాను తొలగించి ఆస్థానంలో త్రిప్తి డిమ్రిని తీసుకున్నారు. దీంతో అప్పటినుంచి దీపికా పదుకొనే - త్రిప్తి డిమ్రి ల మధ్య పడడం లేదు అంటూ వార్తలు రాగా.. సడన్ గా తృప్తి డిమ్రి చేసిన పనికి నెటిజన్స్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అసలు విషయంలోకి వెళ్తే.. సోషల్ మీడియాలో ఒక యూజర్ సినిమాలో దీపిక అంకితభావాన్ని తెలుపుతూ ఒక పోస్ట్ పెట్టారు. రామ్ లీలా సినిమాలో ఒక పాట కోసం దీపిక చాలా కష్టపడ్డారని.. 30 కేజీల బరువు ఉన్న లెహంగాను ధరించి డాన్స్ చేయడమే కాకుండా తన కాళ్లకు రక్తం వస్తున్నా.. ఆపకుండా నృత్యం చేశారని, ఆమె డెడికేషన్ కి ఎవరైనా ఫిదా అవుతారు అంటూ సదరు యూజర్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అయితే ఇది కాస్త వైరల్ అవ్వడంతో ఈ పోస్టును త్రిప్తి లైక్ చేశారు. దీంతో దీపికాకు త్రిప్తి మద్దతు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అంటూ దీపిక అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా స్పిరిట్ మూవీ నుండి దీపికాను తొలగించి త్రిప్తిని తీసుకున్నారు అని తెలిసిన తర్వాత ఇద్దరి మధ్య మాటలు లేవు అంటూ వచ్చిన వార్తలకు త్రిప్తి ఒక్క లైక్ తో చెక్ పెట్టింది అని చెప్పవచ్చు.సినిమా విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి రూపొందిస్తున్న ఈ చిత్రం యాక్షన్ థ్రిల్లర్ గా రాబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి కాగా.. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్ 5 నుంచి ఈ సినిమా షూటింగ్ వేగంగా జరగబోతున్నట్లు సమాచారం. యానిమల్ తో ఓవర్ నైట్ లోనే పాపులర్ సంపాదించుకున్న త్రిప్తి ఈ సినిమాతో మరెలాంటి సక్సెస్ దక్కించుకుంటుందో చూడాలి.



# గురువుని ఫాలో అవుతున్న బుచ్చిబాబు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పెద్ది.పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన పోస్టర్లు ఆడియన్స్ కు సినిమాపై మంచి అంచనాలను నెలకొల్పాయి. ఉప్పెన ఫేమ్, నేషనల్ అవార్డు విన్నర్ బుచ్చిబాబు సాన పెద్ది సినిమాకు దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాను బుచ్చిబాబు చాలా భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని యూనిట్ సభ్యులు మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తున్నారు. పెద్ది విషయంలో బుచ్చిబాబు ఎక్కడా కాంప్రమైజ్ అవడం లేదని, తన గురువు సుకుమార్ లాగానే పర్ఫెక్షన్ కోసం చాలా కష్టపడుతున్నారని తెలుస్తోంది.ఇదిలా ఉంటే పెద్ది సినిమా షూటింగ్ ను బుచ్చిబాబు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ ను పూర్తి చేసుకున్న పెద్ది, ఇప్పుడు మరో కొత్త షెడ్యూల్ కు ముస్తాబవుతున్నట్టు తెలుస్తోంది. అక్టోబర్ 9 నుంచి పెద్ది మూవీ కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుండగా, ఈ షెడ్యూల్ ఒక వారం రోజుల పాటూ ఉంటుందని సమాచారం.ఈ షెడ్యూల్ లో సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించనున్నారట బుచ్చిబాబు. బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ పెద్దికి సంగీతం అందిస్తుండగా, వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రష్మికకు పోటీగా

ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వస్తున్న బాలీవుడ్ తాజా మూవీ థామా.. ఈ సినిమా అక్టోబర్ 21న విడుదలకు సిద్ధంగా ఉండడంతో రీసెంట్ గా మడాక్ ఫిలిమ్స్ ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేసింది. అయితే ఈ ట్రైలర్లో రష్మిక కంటే ఎక్కువ హైలైట్ అయింది మరో నటి. ఆమె ఎవరో కాదు నోరా ఫతేహి.. థామా ట్రైలర్ లో నోరా ఫతేహి గెస్ట్ రోల్ చేస్తున్నట్టు ట్రైలర్ చూసిన చాలామంది నెటిజన్స్ భావించారు. కానీ సడన్గా ఈ సినిమాలో గెస్ట్ రోల్ కాదు ఏకంగా ఓ స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు అఫీషియల్ గా బయటపడింది. తాజాగా నోరా ఫతేహి థామా మూవీలో 'దిల్బార్ కి ఆంఖోన్ కా" అనే స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు ప్రకటించింది.అంతేకాదు ఈరోజ మధ్యాహ్నం థామ మూవీ నుండి నోరా ఫతేహి చేస్తున్న పాట కూడా రిలీజ్ అయింది. అయితే నోరా ఫతేహి చేసిన దిల్బార్ కి ఆంఖోన్ కా పాటని తాజాగా తన ఇన్స్టా ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో చూసిన చాలా మంది నెటిజన్స్ నోరా ఫతేహి అందాలకు నోరెళ్ళ బెడుతున్నారు. అంతేకాదు థామా సినిమాలో రష్మిక మందన్నా కంటే నోరా ఫతేహి తన అందంతో మెస్మరైజ్ చేస్తుందని, ఖచ్చితంగా రష్మికని పక్కకు నెట్టి నోరా ఫతేహి క్రేజ్ సంపాదిస్తుంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు ఆమె అందానికి మంత్ర ముగ్ధులైనటువంటి నెటిజన్స్. మరి చూడాలి ఈ సినిమాలో స్పెషల్ సాంగ్లో చేసిన నోరా ఫతేహి మెయిన్ హీరోయిన్ గా చేసిన రష్మిక కంటే ఎక్కువ గుర్తింపు తెచ్చుకుంటుందా అనేది.. నోరా ఫతేహి థామా మూవీలో దిల్బార్ కి ఆంఖోన్ కా పాట గురించి మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో గత కొద్ది రోజులుగా నా నుండి స్పెషల్ సాంగ్స్ రావడం లేదు.నేను చేసిన స్త్రీ 1మూవీలో కమరియా పాట నా జీవితాన్ని మార్చేసింది. అలాగే కమరియా, దిల్బార్ రెండు పాటలు కూడా ఒకేసారి షూటింగ్ జరుపుకున్నాయి. ఈ రెండు ఒకే నెలలో విడుదలయ్యాయి. అలా ఈ రెండు పాటల ద్వారా నేను బీటౌన్ లో ఫేమస్ అయ్యాను. తాజాగా నేను చేసిన థామా సినిమాలోని దిల్బార్ కి ఆంఖోన్ కా అనే పాట కూడా నాకు మరింత గుర్తింపుని తెస్తుంది.చాలా రోజుల నుండి నా అభిమానులు ఇలాంటి స్పెషల్ సాంగ్స్ లో నన్ను మిస్ అయ్యారు. కానీ థామా లోని స్పెషల్ సాంగ్ తో మళ్ళీ ఆ వైబ్ ని తీసుకురాబోతున్నాను. ఇందులో మంచి హుక్ స్టెప్ ఉంది.మీరందరూ ఇష్టపడే నోరా ఫతేహి మళ్ళీ తిరిగి రాబోతుంది" అంటూ థామా సినిమాలోని స్పెషల్ సాంగ్ గురించి మాట్లాడింది.అలా తాజాగా విడుదలైన ఈ సాంగ్ తో నిజంగానే మునుపటి నోరా ఫతేహిని చూస్తున్నామని ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. థామా సినిమా విషయానికి వస్తే..ఆదిత్య సర్పోత్దార్ డైరెక్షన్లో తెరకెక్కుతున్న రొమాంటిక్ కామెడీ హర్రర్ మూవీ థామా.. మడాక్ హర్రర్ కామెడీ యూనివర్స్ లో ఐదో భాగంగా ఈ సినిమా రాబోతోంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా ,రష్మిక మందన్నాలు ప్రధాన పాత్రలో నటించగా.. నవాజుద్దీన్ సిద్దికీ, రామ్ బజాజ్ గోయల్, పరేష్ రావల్, ఫైసల్ మాలిక్, సంజయ్ దత్, గీత అగర్వాల్ కీ రోల్స్ పోషించారు.






# 'బ్యాడ్ బాయ్ కార్తీక్' వచ్చేశాడు..

నాగ శౌర్య హీరోగా నటిస్తున్న లేటెస్ట్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ 'బ్యాడ్ బాయ్ కార్తీక్' టీజర్ విడుదల చేశారు మేకర్స్. శౌర్య యాక్షన్ విజువల్స్, లుక్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. ఇందులో డాన్స్ కొరియోగ్రాఫర్, నటి పూర్ణ సీరియల్ లుక్ లో కనిపిస్తూ పవర్ ఫుల్ పాత్ర పోషించినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. సీనియర్ నటుడు సాయి కుమార్ పోలీస్ ఆఫీసర్ గా తనదైన నటన శైలితో ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని వైష్ణవి ఫిలిమ్స్ బ్యానర్ పై శ్రీనివాసరావు చింతలపూడి, విజయ కుమార్ చింతలపూడి నిర్మిస్తున్నారు. విధి యాదవ్ కథానాయికగా నటించింది. డైరెక్టర్ రమేష్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సముద్రఖని , సాయికుమార్, నరేష్ విజయకృష్ణ, పూర్ణ, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. హారిస్ జైరాజ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. చాలా కాలం తర్వాత హారీష్ మళ్ళీ తెలుగు సినిమాకు సంగీతం అందిస్తున్నారు. హారీష్ సంగీతంలో ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'నా మావ పిల్లను ఇస్తానన్నాడే', 'అమెరికా నుంచి వచ్చాను' సాంగ్స్ మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్నాయి. ఇప్పటివరకు లవ్ స్టోరీస్, యూత్ ఫుల్ ఎంటర్ టైనర్స్ తో అలరించిన నాగ శౌర్య ఇప్పుడు.. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. టీజర్ లో శౌర్య ఇంటెన్స్ యాక్షన్, మాస్ డైలాగ్స్, రఫ్ లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ చివరి దశలో ఉంది. దీంతో మూవీ ప్రమోషన్స్ మొదలు పెట్టారు. త్వరలోనే మూవీ రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేయనున్నారు.

# సరిహద్దుల గుండా అక్రమ రవాణాను అడ్డుకోవాలి

- గ్రామాలలో విపిఓ విధానం అమలు చేయాలి
- రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి
- వాహనాల తనిఖీ, ఓపెన్ డ్రింకింగ్ చేస్తూ ఉండాలి
- మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి
- తాంసి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ





తాంసి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలాల్లోని ఆయా గ్రామ స్థాయిలో ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన కార్యచరణను రూపొందించి, అవలంబించారని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. మంగళవారం తాంసి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం పూర్తి సంసిద్ధంగా ఉండాలని, గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరుగు ఆసాంఘిక కార్యకలాపాల పట్ల, సామాజిక కార్యకలాపాల పట్ల పూర్తి సమాచారం రాబట్టేలా పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో ప్రజలకు గంజాయి మాదకద్రవ్యాలు సైబర్ క్రైమ్ చైల్డ్ మ్యారేజ్ ఉమెన్ హరాస్మెంట్ లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా యువతకు చదువు కు ఉన్న ప్రాధాన్యతను తెలియజేసి ఉన్నత లక్ష్యాలను అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా వెంటనే సిబ్బంది కేటాయించి బాధితులలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. విధులలో క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతిరోజు రోల్ కాల్ మరియు ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన ప్రతి ఒక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిందితులకు శిక్షలు పడేవిధంగా ద ర్యాప్తు చేపట్టాలని సూచించారు. మండలం మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అక్రమంగా ఎన్నికలలో ప్రభావితం చేసే విధంగా డబ్బు మద్యం, బహుమతులు రవాణా కాకుం డా నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కుమ్రం భీంకు నివాళ్లు అర్పించిన రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ జిలానీ

జోడేఘాట్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
అమరజీవి కుమ్రం భీంకు రెహమాన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ మోహమ్మద్ రఫీక్ జిలాని నివాళ్లు అర్పించారు. భీం విగ్రహానికి పూలమాల వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, విశ్వనాథ్, వత్తే ప్రహ్లాద్, పఠాన్ అహ్మద్ ఖాన్, పఠాన్ సాజిద్ ఖాన్, షేక్ చాంద్, షేక్ మూసా, షేక్ సలీం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## రోడ్డుపై ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన వ్యక్తిపై కేసు

ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
మున్సిపాలిటీ అనుమతి లేకుండా రోడ్డుపై ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన నేస్తం ఫౌండేషన్‌కు చెందిన వంశీ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఫ్లెక్సీని ఏర్పాటు చేయడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఇదివరకే సూచించినప్పటికీ కొందరు నిబంధనలను పాటించడం లేదన్నారు. మున్సిపల్ అనుమతి ఉంటేనే వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

# ప్రాణహిత నిర్మాణ స్థలం పరిశీలన





ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్

కౌటాల, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
కుమరం భీం జిల్లా కౌటాల మండలంలోని ప్రాణహిత నదిపై ప్రాజెక్టు ప్రతిపాదన స్థలాన్ని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. ప్రాణహిత నదిలో మట్టి, ఇసుక, రాయి స్వభావంపై ఇంజ నీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుపుకున్నారు. ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ తుమ్మిడిహెట్టి ప్రాణహిత నదిని సందర్శించారు. ప్రాజెక్టు గతంలో నిర్మించేందుకు గుర్తించిన స్థలం, ప్రస్తుత ప్రతిపాదిత స్థలం గురించి అధికారులు మ్యాప్ ద్వారా వివరించారు. ప్రాణహిత తీరంలో తిరిగి ప్రతీ విషయాన్ని పరిశీలించారు. సమగ్ర వివరాలు అందించాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు తుమ్మిడిహెట్టికి ఎగువన వార్ధా, వైన్‌గంగల సంగమంతో ప్రాణహితగా ఏర్పడే ప్రాంతాన్ని మ్యాప్‌లో చూపించారు. ప్రధానంగా ఆయన ప్రాజెక్టు బ్యారేజీ నిర్మాణం జరిగే ప్రాంతం వివరాలు పూర్తి స్థాయిలో పరిశీలించారు. కొన్ని రోజులుగా ప్రాణహిత ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉండడం, అధికారులు పరిశీలించడం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ సత్యరాజచంద్ర, కాగజ్‌నగర్ ఎస్ఈ రవికుమార్, ఈఈ ప్రభాకర్, తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, డీఈ ఎల్లా వెంకటరమణ భద్రయ్య, తిరుపతి, భానుమూర్తి పాల్గొన్నారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో కుమ్రం భీం వర్ధంతి



ఆదిలాబాద్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ పట్టణంలో తెలుగు యువత ఆధ్వర్యంలో కుమ్రం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమం లోఆదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, టౌన్ ప్రెసిడెంట్ తోకల గంగమ్మ, ఆదిలాబాద్ మండల్ అధ్యక్షులు జక్కుల సుభాష్, తలమడుగు మండల అధ్యక్షులు సోమా గంగారెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు మహేందర్, మావల మండల ప్రధాన కార్యదర్శి రవి, పట్టణం యూత్ అధ్యక్షుడు నూనెవార్ సతీష్, ఆదిలాబాద్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఓసా ప్రమోద్ పటేల్,పట్టణ ఉపాధ్యక్షుడు నిరటి పెంటన్న, అర్జున కౌర్, అమీనా బేగం, నల్ల సాయికుమార్‌లు పాల్గొన్నారు.

## డెడికేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి



నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం డెడికేషన్ కేంద్రాన్ని జిల్లా లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ న్యాయమూర్తి జి రాధికా ప్రారంభించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

బజార్‌హత్నూర్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)
మండలంలో కొమురం భీమ్ 85వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు చింతల్ సాంగ్వి, జాతర్ల గ్రామాలలో కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమురం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు వ్యక్తులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నరసయ్య, కాంగ్రెస్ మండల కన్వీనర్ జెల్మె పాండురంగ్, కాంగ్రెస్ జడ్పీటీసి అభ్యర్థి మెస్రం జంగు బాపు, గ్రామ పటేళ్లు, దేవరీలు, మహాజన్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.















# పులకరించిన పోరుగడ్డ





















# గోండు వీరుడు కుమ్రంభీంకు ఘన నివాళి



**(జోడే ఘాట్ నుంచి ప్రభాత సమాచారం ప్రతినిధి)**
జల్, జంగల్, జమీన్ పై హక్కుల కోసం నిజాం సర్కార్ పై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన గోండు వీరుడు కుమ్రం భీం 85 వ వర్ధంతి కేరమేరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసులు కుమ్రం భీం కు ఘన నివాళులు అర్పించారు. ఆదివాసులు, కొమ్రం భీం వారసులు సంప్రదాయ పూజలు చేసి కుమ్రం భీం ను స్మరించుకొన్నారు. రాష్ట్ర మంత్రులు జూపెల్లి కృష్ణా రావు,అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ గొడం నాగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరిష్ బాబు, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దిపక్ తివారీ, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, కుమ్రం భీం మనువడు కుమ్రం సోనే రావు తో కలిసి కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతు కుమ్రం భీం ఏ లక్ష్యం తో పోరాడి ప్రాణ త్యాగం చేసారో ఆ లక్ష్యాలను నెరవేర్చందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందని జల్.. జంగల్.. జమీన్ పై అడవి బిడ్డలకు హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణరావు అన్నారు. కుమ్రం భీం పోరాట స్ఫూర్తినే తెలంగాణ రాష్ట్ర సాధన సాకరమైందని అన్నారు.కుమ్రం భీం, రాంజీ గోండు. బిర్సా ముండ వంటి ఆదివాసీ నేతల పోరాటంతోనే పీసా,1/70 చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. పోరాటలతోనే ఆదివాసీలకు హక్కులు ప్రత్యేక చట్టాలువచ్చాయని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతు ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆదివాసీ గ్రామాల్లో రోడ్లు, భవనాల నిర్మాణం కోసం సీఎం ఆదేశాల మేరకు 15 రోజుల కిత్రం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీడీఏలకు రూ.740 కోట్లు విడుదలకు జీవో ఇచ్చినట్లు తెలిపారు. వెనుకబడిన ఆదివాసీ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించడంతో పాటు వారు చదువుకుంటున్న ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి కేంద్రంతో మాట్లాడి అటవీ అనుమతులు పొందేలా చూస్తామని మంత్రి పేర్కొన్నారు.

- జోడేఘాట్‌లో ఘనంగా భీం 85 వర్ధంతి
- పాల్గొన్న ఇద్దరు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు
- సాంప్రదాయ బద్ధంగా ఆదివాసుల పూజలు
- ఉత్సహంతో పాల్గొన్న అడవి బిడ్డలు
- జల్.. జంగల్.. జమీన్‌పై అడవి బిడ్డలకు హక్కులు కాంగ్రెస్‌తోనే సాధ్యం
- మంత్రులు జూపెల్లి, అడ్లూరి
- ఆదివాసుల అభివృద్ధికి సర్కారు పెద్ద పీట

# దండారీ సంబురం

**గుడిరేవులోని కాకో అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం**
**తరలివస్తున్న భక్తులు - దీపావళి వరకు కార్యక్రమాలు**
**సంస్కృతీ సంప్రదాయాల నడుమ పూజలు**






**దండేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరంలోని కాకో ఆలయం వద్ద మంగళవారం దండారీ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక ఆదివాసీ గిరిజన మందిరాన్ని దర్శించుకునేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచేగాక మహారాష్ట్ర, కిన్వట్, ఒడిశా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా తరలివస్తున్నారు. యేటా దసరా పండుగ అనంతరం వచ్చే పౌర్ణమి నుంచి ఆరంభమయ్యే దండారీ ఉత్సవాలు దీపావళి అమవాస్య వరకూ అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి. రేలా..రేలా.. అంటూ సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేస్తూ సందడి చేస్తారు. అమ్మవారికి నిష్టతో పూజలు చేస్తే ఐష్టైశ్వర్యాలు, సుఖశాంతులు కలిగి, పాడిపంటలు బాగా పండుతాయని గిరిజనులు బలంగా విశ్వసిస్తారు. ఉత్సవాల్లో భాగంగా పద్మల్‌పురి కాకోకు మహిళలు దంచిన బియ్యంతో తయారు చేసిన అరిసెలు నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ. అనంతరం మేకలు, కోళ్లు బలిచ్చి ఆలయం సమీపంలో వంటలు చేసుకొని సామూహిక భోజనాలు చేస్తారు. కొత్తగా పెండ్లయిన జంటలు అమ్మవారి ముందు భేటీ (కొత్త కోడళ్ల పరిచయం) కార్యక్రమం నిర్వహిస్తారు. కాగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో గోదావరి తీరం జనసంద్రంగా మారనున్నది. గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి, నదీ జలాలతో అమ్మ వారికి మొక్కులు చెల్లించుకుంటారు. సంబురాలకు ముందుగానే సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, పాలకులు మిన్నకుండిపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వెళ్లే మట్టి రోడ్డు బురదమయంగా మారడంతో కనీసం కాలినడకకు కూడా వీలులేకుండా పోయింది. వ్యాన్లు, ట్రాక్టర్లు, కార్లలో వచ్చే భక్తులు ఆలయానికి చేరుకోలేని దుస్థితి ఉంది. ఇక లింగాపూర్ నుంచి గుడిరేవు బీటీ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆలయ ఆవరణ కూడా చిత్తడిగా తయారైంది. రోడ్డును బాగు చేసి కరెంటు, తాగు నీటి సౌకర్యం కల్పించాలని ఆలయ చైర్మన్ కుడిమెత సోము భక్తులు కోరుతున్నారు.



# నిర్మల్ కలెక్టర్ పేరిట ఫేక్ అకౌంట్

## అలర్ట్‌గా ఉండాలని సూచన

**నిర్మల్, అక్టోబర్ 7 (ప్రభాత సమాచారం)**




నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరిట నకిలీ ఖాతా క్రియేట్ చేశారు. ఇది వినడానికి కాస్త విడ్డూరంగా ఉన్న ఇది వాస్తవం. నిర్వాహకుల బరితెగింపును బట్టబయలు చేస్తోంది. సామాన్యులు, ప్రభుత్వ ఉద్యోగుల వివరాలతో నకిలీ వాట్సాప్ ఖాతాలు సృష్టించి వారి సంబంధీకుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటనలు తరుచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. నిర్మల్ కలెక్టర్ తో నకిలీ వాట్సాప్ సందేశాలు వస్తున్నాయని గుర్తించిన అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులకు ఆ నెంబర్ నుంచి సందేశాలు వచ్చాయని.. వాటితో జిల్లా యంత్రాంగానికి ఎలాంటి సంబంధం లేదని నిర్మల్ కలెక్టర్ తెలిపారు. అయితే కలెక్టర్ అభిలాష అభినవ్ పేరిట గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశారు.ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల అయింది. ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. ఫేక్ అకౌంట్ పట్ల నిర్మల్ జిల్లా ప్రజలు అలర్ట్ గా ఉండాలని సూచించారు. కాగా ఈ వ్యవహారం అటు అధికారులతో పాటు జిల్లా ప్రజల్లో కలకలం రేపింది. గతంలో కూడా కలెక్టర్ ముషారఫ్ అలీ కలెక్టర్‌గా ఉన్న సమయంలో కూడా అతని వాట్స్ ఆప్ నుంచి పలు సందేశాలు వెళ్ళినట్టు సమాచారం. కలెక్టర్ నెంబర్ కాకుండా వేరే నెంబర్ నుంచి సందేశాలు వచ్చాయి. కానీ కలెక్టర్ డీపీ ఉండటం.. కలెక్టర్ పంపించినట్టుగా ఉండటంతో అందరూ ఆశ్చర్యపోయారు. తమ పేరిట ఫేక్ ఖాతా క్రియేట్ చేశారని గుర్తించి కలెక్టర్ అలెర్ట్ అయ్యారు. తాజాగా కూడా అలాంటి సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. తాజాగా 66958518330 నెంబర్ నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ కి కాల్ వచ్చినట్టు సమాచారం. ఈ నెంబర్ థాయ్‌లాండ్‌కి చెందినట్టు తెలుస్తోంది.